జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం | 26 | జూన్ | 2025 | పేజీలు: 09

## బీసీల కోటా నిర్ణయించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం సరికాదు

### ఎంపీ ఈటల రాజేందర్



సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్ .25( ప్రజా జ్యోతి ): బీసీల కోటా నిర్ణయించ కుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ సూటిగా ప్రశ్నించారు. రాజకీయాలకు ఆస్కారం లేకుండా వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం బోయినపల్లి లోని సాయి పద్మజ ఎవెన్యూ కాలనీ, ఆర్ ఆర్ నగర్ , ఓల్డ్ బోయినపల్లి ప్రాంతాలలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ పర్యటించారు ఈ సందర్భంగా ఈ ప్రాంతం లో నెలకొన్న సమస్యల పైన స్థానికులను అడిగి తెలుసున్నారు , అనంతరం కాలనీవాసుల తో సమావేశమై వారి సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని ..మిగతా 2లో



## భారత దేశ రాజకీయ చరిత్ర ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు





**కుల్కచర్ల మండలం, జూన్ 25 (ప్రజా జ్యోతి):** కుల్కచర్ల మండల కేంద్రంలో ఈరోజు బిజెపి ఆధ్వర్యంలో కులకచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ1975 జూన్ 25 న ఇందిరా గాంధీ విధించింది ఎమర్జెన్సీ నేటికి 50 ఏళ్లు..దేశ రాజాకీయ అస్తిత్వాన్ని దెబ్బతీసిన సంఘటనను ప్రజలకు తెలియజేయడానికి సంవిదాన్ ఆధ్వర్యంలోనిర్వహించిన సమావేశానికి విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ... భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత వివాస్పాదమైన ఘట్టాలలో ఎమర్జెన్సీ ఒకటి.ఇది భారతదేశం యొక్క ఆర్థిక రాజకీయ పరమైన అస్తిత్వాన్ని దెబ్బతీసింది. కాంగ్రెస్ పార్టీ వంశపారంపర్యంగా ఈ దేశాన్ని తమ చేతుల్లో పెట్టుకోని తమ అవసరాల అనుగుణంగా రాజకీయ స్వలాభం కోసం ఇష్టరీతీన ప్రజలకు దేశానికకి నష్టం చేకూర్చారని అన్నారు... అల్లాహాబాద్ హైకోర్టు తీర్పు (1975 జూన్ 12): హైకోర్టు ఇందిరా గాంధీ 1971 లో గెలిచిన లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ప్రకటించింది. దీనితో ఆమె ఎంపీ పదవిని కోల్పోయారు. ఇది ఆమె రాజకీయ భవిష్యత్తుపై ముప్పుగా మారింది. దీన్ని నుండి బయటపడే రాజకీయ ఎత్తుగడనే ఎమర్జెన్సీ అన్నారు... ఇలాంటి సమయంలో నాటి జనతా పార్టీ నాయకులు ..మిగతా 2లో

## రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి పరిష్కరించాలి

### తహసిల్దార్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 25(ప్రజా జ్యోతి): జిల్లాలో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అన్ని మాడుల్స్ లో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తహసిల్దార్లను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని మండలాల తహసిల్దార్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన దరకాస్తులను పూర్తి స్థాయిలో పరిశీలించి డేటా ఎంట్రి చేయాలనీ అన్నారు. గ్రామాలవారిగా రైతుల నుండి తీసుకున్న ప్రతి దరకాస్తుకు సంబంధించి సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులను పరిశీలించి ఆగస్టు 15 నాటికి పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. మరణ ధ్రువీకరణ బర్త్ సర్టిఫికెట్స్ కు సంబంధించి వెరిఫికేషన్ పూర్తి సర్టిఫికెట్ లు జారి చేయాలని ..మిగతా 2లో

## మూడు కోట్ల రూపాయల విలువైన ఏనుగు దంతాల విక్రయానికి యత్నిస్తున్న నిందితుడి అరెస్ట్

### ఎల్బీనగర్ ఎస్ఓటి, హయత్ నగర్ అటవీ అధికారుల బృందాన్ని అభినందించిన రాచకొండ సిపి సుధీర్ బాబు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 25 (ప్రజా జ్యోతి):** చట్ట విరుద్ధంగా ఏనుగు దంతాలను అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడిని అరెస్టు చేయడం జరిగింది.ఎల్బీనగర్ రాచకొండ సిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సిపి ..మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ సమర్ధతకు నిదర్శనం రైతు భరోసా

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

### మండల కేంద్రంలో పండగలా రైతు భరోసా సంబరాలు

### సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి



**యాచారం, జూన్ 25 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని అన్నదాతలకు 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ సమర్ధతకు నిదర్శనం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పండగలా రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. కిసాన్ కాంగ్రెస్ సెల్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ..మిగతా 2లో

## భారత దేశ రాజకీయ చరిత్ర ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం




**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజ ఉద్యమం చేస్తే నాటి నాయకులను అక్రమంగా జైల్లో పెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అలాగే మన వికారాబాద్ జిల్లా నుండి నాడు జైలు జీవితం అనుభవించిన నాయకులకు సన్మానం చేశారు.

## రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి పరిష్కరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

ఆదేశించారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం క్రింద కుటుంబ యజమాని చనిపోతే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోసం అర్జీ చేసుకున్న వారి దరకాస్తులను విచారణ చేసి నివేదికలు పంపాలని తహసిల్దార్లకు ఆదేశించారు.

మండలాలలో మహిళా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు 20 గుంటల స్థలాన్ని గుర్తించాలని, ఆదేశించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్ డి ఓ వాసుచంద్ర , అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సమర్ధతకు నిదర్శనం రైతు భరోసా

**మొదటి పేజీ తరువాయి...**

విగ్రహాలకు పార్టీ శ్రేణులు పూలమాలలు సమర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రైతు భరోసా నిధుల విడుదల చేయడం అన్నదాతల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. దేశానికి వెన్నముక అయినా రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని చెబుతూనే రైతాంగానికి అనూహ్యమైన రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజల సంక్షేమానికి ఇచ్చిన హామీల మేరకు ఒక్కో సంక్షేమ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో అర్హులైన వారంతా సంక్షేమ పథకాల లబ్ధిని పొందేలా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గులాం అక్బర్, మస్కు నరసింహ, కిసాన్ సెల్ అధ్యక్షులు లిక్కి పాండురంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, సీనియర్ నాయకులు ఉప్పల భాస్కర్, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు తిరుమలేష్, నాయకులు బిక్షపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, పాశం జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

### మూడు కోట్ల రూపాయల విలువైన ఏనుగు దంతాల విక్రయానికి

# యత్నిస్తున్న నిందితుడి అరెస్ట్



**మొదటి పేజీ తరువాయి...**

జి.సుధీర్ బాబు ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయచోటికి చెందిన రేకులకుంట ప్రసాద్ చెడు వ్యసనాలకు బానిసై తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆలోచనతో చట్ట విరుద్ధమైన పనులను చేస్తూ డబ్బులు సంపాదించే వాడు.గతంలోనూ తిరుపతి జిల్లా రెడ్ సందర్ యాంటీస్ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ పిఎస్ ద్వారా రెడ్ సాండర్స్ లాగ్ ల స్మగ్లింగ్ కేసులో పాల్గొన్నారు. 2025 సంవత్సరం ఫిబ్రవరి నెలలో తిరుపతి సబ్ జైల్లో ఉన్నాడు.ఇదే కేసులో టాస్క్ ఫోర్స్ పోలీసులు మరో నిందితుడు లోకేశ్వర్ రెడ్డి ని కూడా అరెస్టు చేసి అదే జైల్లో ఉంచారు.అదే సమయంలో వీరిద్దరికీ మంచి పరిచయం ఏర్పడింది.జైలు నుంచి విడుదలైన అనంతరం వారిద్దరూ ఏనుగు దంతాలను సేకరించి వాటిని విక్రయించి భారీ లాభాలు పొందాలని పథకం వేశారు.వీరు తమ పథకాన్ని అమలు చేస్తూ లోకేశ్వర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో గల శేషాచలం అడవికి వెళ్లి యానాదుల గిరిజనుల నుండి రెండు ఏనుగు దంతాలను సేకరించారు. ఏనుగు దంతాలను సేకరించిన అనంతరం రెండు ఏనుగు దంతాలను హైదరాబాదులో అధిక ధరకు అమ్మే బాధ్యతను ప్రసాద్ కు అప్పగించాడు.వారి పథకం ప్రకారం వారి వద్ద అక్రమంగా ఉన్న ఏనుగు దంతాలతో ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఎక్కి బుధవారం ఉదయం హైదరాబాదులోని ఎల్బీనగర్కు చేరుకున్నారు.అక్రమంగా కలిగి ఉన్న ఏనుగు దంతాలను



విక్రయిస్తున్నారంటూ విశ్వసనీయంగా పోలీసులకు అందిన సమాచారంతో ఎల్బీనగర్ జోన్ ఎస్ఓటి పోలీసులు,హయత్ నగర్ అటవీ శాఖ అధికారుల బృందం నిందితుడు రేకులకుంట ప్రసాదును అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు మూడు కోట్ల రూపాయల విలువైన రెండు ఏనుగు దంతాలను(5.62 కిలోల),ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.మరో నిందితుడు లోకేశ్వర్ రెడ్డి ఘటనా స్థలం నుండి పారిపోయాడు.ఈ నిందితుడు నీ పట్టుకోవడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు.ఎల్బీనగర్ ఎస్ఓటి బృందం హయత్ నగర్ అటవీ శాఖ అధికారుల బృందం యొక్క చురుకైన ప్రయత్నం ఫలితంగా ఈ స్మగ్లింగ్ రాకెట్ విజయవంతంగా అడ్డుకోబడిందని రాచకొండ సిపి సుధీర్ బాబు వారిని అభినందించారు.స్మగ్లింగ్ కార్యకలాపాలను ఎదుర్కోవడంలో అంతరించిపోతున్న జంతువుల జాతుల ప్రాణాలను రక్షించడంలో వారి నిరంతర నిబద్ధత గొప్పదన్నారు.చట్ట విరుద్ధమైన పనులను చేస్తే కఠిన చర్యలు తప్పవని సి పి హెచ్చరించారు.రాచకొండ సిపి జి సుధీర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో,ఎల్బీనగర్ మహేశ్వరం ఎస్ఓటి అదనపు డిసిపి ఎండి షాకీర్ హుస్సేన్,రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీ సాయి ప్రకాష్ మార్గదర్శకాలలో ఏనుగు దంతాల స్మగ్లింగ్ రాకెట్ గుట్టు రట్టు చేశారు.

### బీసీల కోటా నిర్ణయించకుండా స్థానిక సంస్థల

# ఎన్నికలు జరపడం సరికాదు



**మొదటి పేజీ తరువాయి...**

హామీ ఇచ్చారు. ఈ క్రమం లో స్థానికులు మహిళలు ఆయనకు స్వాగతం పలుకుతూ ఆహ్వానించి సత్కరించారు ఈ సందర్భాంగా ఆయన మాట్లాడుతూ .. ఇప్పటికే స్థానిక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ లలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. . హైడ్రా చేస్తున్న పనులు కొన్ని హర్షణీయమైనప్పటికీ పేదలకు హాని చేయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు.డివిజన్లోని అనేక ప్రాంతాలలో గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు హైడ్రా నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. అపార్ట్మెంట్ కల్చర్ వచ్చి నాలుగు రెట్ల జనాభా పెరిగిన తరువాత కూడా డ్రైనేజీ లైన్ల సైజ్ పెరగలేదు. కొత్త లైన్లు వేయాలని ఈ మధ్యే ధర్నా కూడా చేసాను అని అన్నారు ఈ సమస్య సిటీ అంతా ఉంది. దీనిని తప్పకుండా పరిష్కరించాలి అని అన్నారు లిక్కర్ షాపులు బంద్ చేస్తే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. మనం పురోగమనంలో లేము, తిరోగమనంలో ఉన్నాము. లిక్కర్ ద్వారా ఆదాయం రావాలని కోరుకోవడం ప్రభుత్వానికి మంచింది కాదు. అని తెలిపారు , ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ నాయకులు తిరుపతి యాదవ్, సంతోష్, రాజేష్, కదిరి పద్మ , శైలజ , సుహాసిని , కవిత , ఇందిరా ,కళావతి , తదితరులు పాల్గొన్నారు.

# దళిత రైతు పై దాడి చేసి చంపడానికి ప్రయత్నించిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



### కేవీపీస్,దళిత ప్రజాసంఘాల డిమాండ్

యాలాల్ జూన్ 25 ప్రజా జ్యోతి ఈ రోజు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గౌరవ జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్ గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా దళిత ప్రసంఘాల నాయకులు మాట్లాడుతూ యాలాల మండలం హాజిపూర్ గ్రామానికి చెందిన చెన్నారం రవికుమార్ గోరెపల్లి గ్రామానికి చెందిన కోటం శ్రీనివాస్ యొక్క పొలం 2018 ఏండ్ల నుండి కోటం శ్రీనివాస్ పొలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేసుకోవడం జరుగుతుంది.తేది 17/06/2025 నాడు అయొక్క పొలం లో విత్తనాలు వేస్తుండగా గోరెపల్లి గ్రామానికి చెందిన కోటం విష్ణు పకిరప్ప మరియు వారి అనుచరులతో కలిసి దొంగ చాటున విచ్చేసి దళిత రైతు పై కట్టెల తో దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేశారు.ఇప్పటి వారకు నిందితులను అరెస్ట్ చేయకుండా పోలీస్ అధికారులు నిర్లక్ష్యం

వహిస్తున్నారు.ఇప్పటి కైనదళిత రైతు పై దాడి చేసిన నిందులని అరెస్ట్ చేయాలనీ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. అరెస్ట్ చేయక పోతే కేవీపీస్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా వ్యాపితంఘా ఆందోళన చేస్తాం అని ప్రభుత్వం న్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక ఉపాధ్యక్షులు మహిపాల్,కే.శ్రీనివాస్,బుస్సా చంద్రయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్లయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సతీష్ కుమార్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అన్నదానం



తాండూర్ జూన్ 25 ప్రజా జ్యోతి:-తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఆలె కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. బుధవారం రోజు అమావాస్య కావడంతో అమ్మవారిని దర్శించుకూడని సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు రావడం జరిగిందని చెప్పారు. దైవ దర్శనానికి వచ్చిన భక్తులకు అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశంతో కమిటీ అభిప్రాయం మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించా మని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో కొత్లాపూర్ మాజీ సర్పంచ్ బుడెల సాయిలు, కమిటీ సభ్యులు రాజు, లాలాయ్య గౌడ్, లాల్యా నాయక్, శాంతప్ప ఈశ్వరమ్మ,లక్ష్మి, మహిళా ప్రతినిధి రేణుక, పలువురు మహిళలు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ప్రపంచ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం

తాండూర్ జూన్ 25 ప్రజా జ్యోతి:- తాండూర్ పట్టణ శివారులోని శ్రీ చైతన్య పాఠశాలలో తాండూర్ అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలతో కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు రెండు రోజుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి అవగాహన సదస్సును శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్కారి శాఖ ఎస్సైలు ఆదిశేషురెడ్డి, నిజాముద్దీన్ లు మాట్లాడుతూ బాదకద్రవ్యాలు, డ్రగ్స్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఏ రూపంలో అందజేయడానికి ప్రయత్నం చేసిన తగిన జాగ్రత్తలు తీసుకోని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలి అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకరమనేది గ్రహించాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఎవ్వరైనా గుర్తు తెలియని వ్యక్తులు డ్రగ్స్ మరే ఇతర



మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, కలిగియున్న, ఇతర ప్రాంతాలకు రవాణా చేసిన కూడ ఆబ్కారి శాఖ సెల్ నంబర్ 8712658754 కు తగిన సమాచారం అందించగలరని కోరారు. అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో హెచ్ఓడి విజయ్, ప్రైమరీ స్కూల్ ఇన్చార్జ్ అనిత రెడ్డి, సిబ్బంది రవి కిషోర్, మహేష్, భీమయ్య, సతీష్ లు పాల్గొన్నారు.



# డైట్ సెట్ ధ్రువ పత్రాల పరిశీలనకు మరొకసారి అవకాశం

### డైట్ ప్రిన్సిపాల్ కె. రామాచారి



వికారాబాద్ ప్రతినిధి, జూన్ 25( ప్రజా జ్యోతి): డీసెట్ 2025 ధ్రువపత్రాల పరిశీలనకై మరొక్కసారి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ కే. రామాచారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లో%-% 2025 ఉతీర్ణత సాధించిన అభ్యర్థులకు రెండవ విడత ధ్రువపత్రాల పరిశీలన జూన్ 27న నిర్వహించనున్న ట్లు ఆయన తెలిపారు. మొదటి సంవత్సరం తెలుగు, ఇంగ్లీష్ తోపాటు ఉర్దూ మీడియంలో అడ్మిషన్ల కోసం ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు ఆయన తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన సమయంలో ర్యాంకు కార్డు, హాల్ టికెట్, ఎస్ఎస్సి, ఇంటర్ మెమోలు, 4 నుండి 12వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కులము ఆదాయము ధ్రువపత్రాలతో హాజరు కావాలని ఆయన సూచించారు. వెబ్ కౌన్సిలింగ్ జూన్ 28 నుండి 30 తేదీ వరకు ఉంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మొదటి విడతలో కాలేజీలో చేరినటువంటి అభ్యర్థులు కళాశాలను మార్చుకొనుటకు జూన్ 28 నుండి 30 వరకు అవకాశం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇతర వివరములకు 9441071533 ద్వారా సంప్రదించవలసినదిగా ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గంజాయి కేసులో అసలు దోషులను పట్టుకోవాలి

### డాక్టర్ కారులో గంజాయి ఎవరు పెట్టినారో తేలాలి

### జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 25(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఒక డాక్టరు కారులో గంజాయి దొరికినట్లు కేసు నమోదు చేసిన పోలీసులు అసలు దోషులను బయటపెట్టాలని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సంబంధిత శాఖ అధికారులను ప్రశ్నించారు. డాక్టర్ కారులో గంజాయి ఉన్నట్లు తనిఖీ చేస్తున్న సమయంలో తీసిన వీడియో బయటపెట్టాలని అన్నారు. 65 గ్రాముల గంజాయిని కారు వెనుక సీటులో అలా పెట్టుకుని ఎలా వెళ్తారని దీని వెనుక ఉన్న అసలు దోషులను బయటపెట్టాలని అన్నారు. ఈ తతంగం వెనక ఉన్న బడా నేతలను బయటపెట్టాలని అన్నారు. డాక్టర్ జీవితంతో ఎలా ఆడుకుంటున్నారని అన్నారు. గాంజా ఎక్కడి



నుంచి వచ్చిందో ట్రేస్ అవుట్ చేశారా, కాంటాక్ట్ లిస్టు తీశారా, బ్లడ్ శాంపిల్, యూరిన్ శాంపిల్ పరీక్షలు చేసి ఉంటే రిపోర్టులు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ లో రెండు మెడికల్ కళాశాలలు ఉన్నాయని ఇక్కడ వైద్య విద్యకు తమ పిల్లలను పంపించడానికి వారి తల్లిదండ్రులు భయపడే పరిస్థితి వచ్చిందని అన్నారు. డాక్టర్లను బదునామ్ చేయడంతో వికారాబాద్ లో తిరగడానికి డాక్టర్లు భయపడుతున్నారని అన్నారు. గంజాయి కేసులో అసలు దోషులు ఎవరు ఉన్నారో బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# యూనియన్ డే యూనియన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రామ్,



**ధారూర్ జూన్ 25(ప్రజా జ్యోతి)** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ డే సందర్భంగా వికారాబాద్ సమీపంలోని కేరెల్లి లోని శ్రీ సత్య సాయి గ్రామీణ సార్వజనిక కేంద్రం లో యూనియన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ యుఎస్ఆర్ కార్యక్రమం జరిగింది,ఇది మా సంస్థ యొక్క ఆదర్శాలకు మరియు మా దిగ్గజ నాయకుల దార్శనిక వారసత్వానికి హృదయపూర్వక నివాళిగా జరిగింది.ఈ చొరవలో భాగంగా కుట్టు యంత్రాలు మరియు మెటీరియల్‌తో కూడిన మగ్గమ్ లను నిరుపేదలకు విరాళంగా ఇచ్చారు.నితిన్ కుమార్ మాలెట్కర్ ఏజిఎం రీజినల్మేనేజర్,వికారాబాద్ ప్రాంతం.ఓ.పెన్ విట్టల్,చీఫ్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా వికారాబాద్ వారు కేంద్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమం లో బి,సత్తి రెడ్డి,ఉపాధ్యక్షుడు,స్బిసుహెచ్,ఏవో సికింద్రాబాద్‌కామ్.కృష్ణ కృతిక్,అగ్స్ (హాక్ )స్బిసుహెచ్కామ్.కె. కిరణ్కుమార్ యాదవ్, రీజినల్ సెక్రటరీ, స్బిసుహెచ్ వివిధ ఎస్బిఐ బ్రాంచ్ ల స్టాఫ్ యూనియన్ సభ్యులు,శ్రీ సత్యసాయి గ్రామీణ సర్వజనిక కేంద్రం ప్రధాన కార్యదర్శి ఎం,ప్రేమ్ కుమార్,శ్రీ సత్యసాయి సేవాసమితి, కేరెల్లి, కన్వీనర్ ,కేరామకృష్ణారెడ్డి,సేవాదళ్ సభ్యులు రామ్ రెడ్డి అనంతయ్య,నర్సింలు, సంజీవరెడ్డి, రామకృష్ణారెడ్డి,రాజేందర్ రెడ్డి,బలవంత్ రెడ్డి,వంశీధర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, బాలవికాస్ విద్యార్థులు,కుట్టు మిషన్ లు అందుకున్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపూర్ గ్రామాన్ని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి,



**ధారూర్ జూన్ 25(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామాని బుధవారం జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ జయసుధ సందర్శించారు. గ్రామం లోని పారిశుద్ధ్యం ,గ్రామపంచాయ తీరికార్డులను,కంపోస్టు షెడ్,నర్సరీని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షపి ఉల్లా ఖాన్, పంచాయతీ కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ జగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహోత్సవానికి ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



**శేరిలింగంపల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి):** శ్రీశ్రీశ్రీ జగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహోత్సవానికి ఎమ్మెల్సీ కవితను హాజరుకావాల్సిందిగా సబ్జిమండి గోల్కొండ పూజా కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి వెళ్లి ఆమెకు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ బోనాల మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. పండుగను సాంప్రదాయబద్ధంగా ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పూజా కమిటీ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్, సలహాదారులు మంగిలిపల్లి బాలనర్సింహా, ఉపాధ్యక్షులు దత్తరి హేమంత్, తాండ్ర చంద్రకాంత్, చింత జగ్జీవన్, గుడిమని మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్తగా

# వేరుచేసి వేయాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**మారుతి నగర్ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**ప్రశాంత్ నగర్ కాలనీలో డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**









**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి చెత్త బండ్లలో వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మూడవ డివిజన్ మారుతి నగర్ కాలనీలో తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త పై అవగాహన కల్పించి, 17వ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ చేసేప్రక్రియను, టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి సలహాలు సూచనలు చేసిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ రవి, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలి

**మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్**

**అరుణోదయ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి)** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ అరుణోదయ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కోట్లాది రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఇంకా కాలనీలో మిగిలిన పనులను అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.



# గచ్చిబౌలి ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఎ. దుర్గారాణి



**కూకట్ పల్లి, జూన్ 25 (ప్రజా జ్యోతి) :**ఈ నెల 28న ప్రారంభించబోతున్న కొండాపూర్ నుండి గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు దివంగత కార్మిక నేత, మాజీ కార్మిక శాఖ మంత్రి, మాజీ సీఎల్పీ నేత పబ్బతిరెడ్డి జనార్ధనరెడ్డి పేరు పెట్టడం పట్ల తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఎ. దుర్గారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గరిబోళ్ల బిడ్డ, పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి, ఆయన 1995 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడిగా కేవలం 26 మంది ఎమ్మెల్యేల సహకారంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రజా సమస్యలపై అలుపెరుగ నిపోరాటం చేసి ఏలూరు స్కాం,ఇమాక్స్ థియేటర్ ల్యాండ్, తెలంగాణ ప్రాంత సమస్యలపై పెద్దమనుషుల ఒప్పందం, ముల్కి నిబంధనలు, 610.జి.ఓ., పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులరిటీ, ఆలమట్టి డ్యామ్ ఎత్తు, హైదరాబాద్ జంట నాగరాలకు కృష్ణా నీళ్లు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో ట్రైన్ అవశ్యక్తను గుర్తించి ఢిల్లీకి వెళ్లి మెట్రో పితామహుడు శ్రీధరన్ కలిసి మెట్రో కావాలని పోరాటం, అనేక మంది పేద ప్రజలకు హైదరాబాద్ నగరం లో పట్టాలు ఇప్పించడం ఇలా అనేక సమస్యలపై స్వపక్షం పైన, విపక్షమైన ప్రజాల పక్షాన పోరాటం చేసిన గొప్ప నాయకుడు పీజేఆర్ గచ్చిబౌలి కు ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం వల్ల వారికి నిజమైన నివాళి అన్నారు. . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి నుంచి కూడా పీజేఆర్ పోరాట పటిమను, ప్రజలతో ఆయన మెలిగిన తీరును సందర్భం వచ్చినప్పుడల్ల ప్రశంసిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అంటే పీజేఆర్, పీజేఆర్ అంటే హైదరాబాద్ అనే స్థాయికి వారు వెళ్లారని, పేద ప్రజల గుండెల్లో వారు చిరస్థాయి గా నిలిచిపోయారు. తెలంగాణా వచ్చిన తరువాత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఆయనను పట్టించు కోలేదని, కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తుమన్నారు. పీజేఆర్ చేసిన పోరాటాలకు గుర్తుగా అయన పేరు చరిత్రలో నిలిచి పోతుందన్నారు.

# ఘనంగ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి, జూన్ 25 (ప్రజా జ్యోతి)** :బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ జన్మదిన వేడుకలు జగద్గిరిగుట్ట, పాపిరెడ్డి నగర్ లోని తన కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గాల వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, కార్మిక నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హాజరయ్యారు. రవి సింగ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు బొకేలతో శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసి జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబు రావు, జిల్లా గోపాల్, మల్లేష్, పాండు గౌడ్, తుకారాం, ఇనుగంటి రాజు, శ్రీనివాస్, అరుణ్, ఎజాజ్, నరేష్, మీడియా మిత్రులతో పాటు అనిల్, సుదర్శన్, జగన్, మనోజ్ శ్రీనివాస్ చారి, అభిమానులు, పలువురు రాజకీయ నాయకులు,



సంక్షేమ సంఘాల నాయకులు రవి కి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ కార్మికల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా కృషి చేస్తానన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తను అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పీఎఫ్ , ఈఎస్ఐ పని ప్రదేశాల్లో కార్మికులు రావలసిన మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తూనే ఉంటానని చెప్పారు. ఏ ఒక కార్మికునికి అన్యాయం జరిగిన తమ దృష్టికి తీసుకొస్తే, వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల పరిరక్షణ ధ్యేయంగా గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్మికుల కుటుంబాల వెన్నంటే తాము ఉంటామని స్పష్టం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా వివిధ ప్రాంతాలలోని అనాద, వృద్ధాశ్రమాలలో అన్నదానం, నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేసిన నాయకులకు, కార్మికులకు నేతలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## హయత్ నగర్ లో వ్యభిచార గృహం పై పోలీసులు దాడి

### వ్యభిచార గృహం నిర్వాహకురాలు వాసిరెడ్డి సుధారాణి అరెస్ట్

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 25 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ లో గుట్టుచప్పుడు కాకుండా విటులను ఆకర్షించి వ్యభిచార గృహం నిర్వహిస్తున్న నిందితురాలను హయత్ నగర్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు.ఇందుకు సంబంధించిన వివరాలను హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ మీడియాకు తెలియజేశారు.గుంటూరు జిల్లా దుగ్గిరాల గ్రామానికి చెందిన మహమ్మద్ సుబాన్ బి(వాసిరెడ్డి సుధారాణి)(45) హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్యతేజ కాలనీ ప్లాట్ నెంబర్ 201నివాసం ఉంటూ తన నివాసంలోనే వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తోంది.ఆన్లైన్ ఎస్కార్ట్ సర్వీస్ ల ద్వారా కస్టమర్లను సంప్రదించి వారికి కావలసిన మహిళలను ఏర్పాటు చేసి తన నివాసంలో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తోంది.విశ్వసనీయ సమాచారం మేరకు హయత్ నగర్ పోలీసులు వ్యభిచార గృహంపై దాడి చేసి ప్రధాన నిందితురాలును అరెస్టు చేశారు.గతంలోనూ సదరు నిందితురాలిపై మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో వ్యభిచార నిరోధక చట్టంలోని 3'4'5'7 సెక్షన్ల కింద నిందితురాలిగా ఉన్నట్లు తేలిందన్నారు.దాడి సమయంలో వ్యభిచారానికి గురైన లింగ బత్తిలి మల్లేశ్వరి(కోటేశ్వరి)(25),సగినాల సరిత(20)ఇద్దరు మహిళలను రక్షించామన్నారు.వ్యభిచార గృహం పై దాడి సమయంలో కస్టమర్లను సంప్రదించేందుకు ఉపయోగించే మూడు మొబైల్ ఫోన్స్,మూడు కండోమ్స్ ప్యాకెట్స్,మహిళలను సమకూర్చినందుకు కస్టమర్లు ఇచ్చిన నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.రాచకొండ పోలీస్ శాఖ మానవ అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తుందని,ఇలాంటి నేరాల్లో పాల్గొనే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ హెచ్చరించారు.

## ఖాజా నగర్‌లో సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఖాజా నగర్ కాలనీలో డ్రైనేజీ, రోడ్లు సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. కాలనీలో పుడుకుపోయిన డ్రైనేజీ లైన్ ను జిహెచ్ఎంసి ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను క్లియర్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీ లోని డ్రైనేజీ లైన్స్ కు సంబంధించి అవసమైన బడ్జెట్ ను ఎస్టిమషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని చోట్ల పెండింగ్ ఉన్న సీసీ రోడ్లను కూడా నిర్మిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పోశెట్టిగౌడ్, కైసర్, నవాజ్ ఖాన్, రజఖ్, ఇమామ్, సలీమ్, మహమూద్, ఖాసిమ్, మహమ్మద్ అలీ, గాఫర్, సమ్మద్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ శ్రీనివస్, సూపర్వైజర్ శివ, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## మైలార్దేవుపల్లిలో తీవ్ర విషాదం

### లక్ష్మిగూడలో ప్రమాదవశాత్తు బావిలో పడి 5 సంవత్సరాల బాలుడు మృతి

### ఘటన స్థలానికి చేరుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు

### 13 గంటల పాటు బావిలో బాలుడు మృతదేహం కొరకు గాలింపు, మృతదేహం వెలికితీత

### పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు, కేసు నమోదు



**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి)** ఓ బాలుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడలో చోటుచేసుకుంది.

మైలార్దేవుపల్లి సిఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం సమయంలో లక్ష్మి గూడా లోని రాజీవ్ గృహకల్ప వద్ద ఉన్న బావిలో ఐదు సంవత్సరాల బాలుడు ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు పడినట్లు సమాచారం రావడంతో వెంటనే ఘటన స్థలానికి మైలార్దేవుపల్లి పోలీసులు, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది, హైడ్రా సిబ్బంది,ఫైర్ సిబ్బంది, గజ ఈతగాలను పిలిపించడం జరిగిందని ఆ బావిలో నీరు ఎక్కువగా ఉండటం వల్ల నీటిని తోడే పనిలో ఉన్నామని అనంతరం బాలుడు గల్లంతయాలని బాలుడి మృతదేహం కొరకు గాలింపు చర్యలు చేపట్టామన్నారు. 13 గంటల పాటు నిర్విరామంగా కష్టపడి జెసిపిలతో మట్టిని తవ్వి ఎట్టకేలకు అతి కష్టం మీద బుధవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో బాలుడు మృతదేహాన్ని వెలికి తీయడం జరిగిందన్నారు. బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు





## నల్లపోచమ్మ విగ్రహవం ధ్వంసం చేసినా వారిని కఠినంగా శిక్షించండి




**శేరిలింగంపల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి):** తేదీ24-6-25 మంగళవారం రోజున. రాత్రి సమయంలో. ఇజ్జత్ నగర్ కాలనీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ. విగ్రహాన్ని. ధ్వంసం చేసి. వేరే విగ్రహాన్ని పెట్టిన దుండగులు.గుడి కమిటీ సభ్యులు మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మాదాపూర్ పోలీసులు అనుమానస్పద ఇద్దరి వ్యక్తులను అరెస్ట్ చేశారు. పోలీసులు ధ్వంసం చేసిన. అగ్రకులాలకు చెందిన.శ్రీనివాస్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి లాను అడగగా గత 30 సంవత్సరాల క్రితం దళితులు ప్రతిష్ట చేసిన విగ్రహం ఉండకూడదని ఆలోచనతో. విగ్రహానికి ధ్వంసం చేసి కొత్త విగ్రహాన్ని. పెట్టినాము అని వారు సమాధానం చెప్పారు. వీరిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో స్థానిక దళిత లు బీసీ ఎస్సీ ఎస్టీలు కంప్లైంట్ చేసి నారు.సానుకూలంగా స్పందించిన పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి. విచారణ చేస్తూ ఉన్నారు.దళితులు ప్రతిష్ట చేసిన అనే నేపంతో. అమ్మవారి గుడినిలో విగ్రహాన్ని తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బస్తీ వాసులు కోరుతున్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**టీఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్**

**చేవెళ్ల తాలూకా టీఎన్జీవో సర్వసభ్య సమావేశం**



**చేవెళ్ల జూన్ 25(ప్రజా జ్యోతి):** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం కృషి చేస్తుందని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్ లో టీఎన్జీవో చేవెళ్ల తాలూకా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ... అర్థగణాంక ఐసిడిఎస్ శాఖల పోస్టులు ఏర్పాటులో టీఎన్జీవో కీలకపాత్ర పోషించింది అన్నారు. సిపిఎస్ విధానం తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమానికి టీఎన్జీవో సంఘం కట్టుబడి ఉందన్నారు. మెడికల్ బిల్లులు ఇప్పటికీ క్లియర్ చేశారని జిపిఎఫ్ బిల్లులు కూడా త్వరలో క్లియర్ అవుతాయని తెలిపారు. ఆర్థిక సమస్యలున్న ప్రభుత్వం డి ఏ ఇచ్చిందని త్వరలో క్రమంగా మిగతా సమస్యలు కూడా పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీద్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ వికారాబాద్ ప్రధాన కార్యదర్శి అజ్మత్ పాషా, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మాధవ్ గౌడ్, చేవెళ్ల తాలూకా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్, జ్యోతి, డివిజన్ కోఆర్డినేటర్ శేఖర్, టీఎన్జీవో పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ షోరూం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీకాంత్ గౌడ్, నాయకులు వాణి, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.




**కూకట్ పల్లి, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ప్రజాస్వామ్యవాదుల గృహ నిర్బంధం చేస్తున్నారని వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి అన్నారు. ఇలాంటి అరాచకాలు ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నో చేశారు. వారు చేసిన ఆరాచకానికి నిరసిస్తూ వివేకానంద నగర్ డివిజన్ లో వంశి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులు, నాయకురాలు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 50 ఏళ్ళ క్రితం కాంగ్రెస్ రచించిన దమనకాండను నిరసిస్తూ, రాజ్యాంగ హనన దినం' నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, వేణు, భాస్కర్ రెడ్డి, గోపాల్ రావు, సుదర్శన్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే భారతదేశం 5వ దేశంగా అభివృది

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**వికసిత్ భారత్ అమృత కాలం సందర్భంగా సందర్భంగా ప్రేమవతిపేటలో మొక్కలు నాటిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి)** ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే భారతదేశం 5వ దేశంగా అభివృద్ధి చెందిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ నియోజకర మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని ప్రేమవతిపేట కాలనీలో భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు వికాసిత్ భారత అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమనికి 11 సంవత్సరాల ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాల సందర్భంగా మైలార్దేవుపల్లి డివిజన్ 1 అధ్యక్షులు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా హాజరై బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి మొక్కులు నాటిన రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 సంవత్సరాల భారత దేశం అన్ని రంగాల్లో ముందుకెళిందన్నారు. ప్రపంచం లోనే 5 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం లో ఎదిగిందన్నారు. 11 సంవత్సరాల లో దేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ మల్లేష్ యాదవ్, నాయకులు కొమురయ్య, శ్రీధర్, రాజు, రవి, వినయ్ రెడ్డి, వెంకటేష్, నరసింహ, వెంకటరమణ, సంతోష్ గౌడ్, విజయ్ కుమార్, సురేష్, సుధాకర్, నరోత్తం రెడ్డి, రఘు, రామారావు, యాదగిరి, విజయ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# రూ.5 వేల కోట్ల రైతు భరోసా నిధులు దుర్వినియోగం

**ధనిక భూస్వాములకు వెళ్తున్న పేదల సొమ్ము**

**ధనిక భూస్వాములకు లాభం చేస్తున్న రైతు భరోసా**

**బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేల కోట్ల రైతు భరోసా నిధులను దుర్వినియోగం చేస్తుందని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో మొత్తం 70 లక్షల మంది రైతులు ఉన్నారన్నారు. ఒక కోటి 46 లక్షల ఎకరాల భూములను సాగు చేస్తున్నారన్నారు. ఎకరానికి 6 వేల చొప్పున మొత్తం తొమ్మిది వేల కోట్లు అవుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 100 ఎకరాల ఉన్న ధనికులకు రైతుబంధు పేరుతో సంవత్సరమునకు రూ.5 వేల కోట్లను దుర్వినియోగం చేశారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వందల ఎకరాలు ఉన్నధనిక భూస్వాములకు రైతు భరోసా ఇచ్చి రూ.5 వేల కోట్లు పేదల సొమ్మును ధనిక భూస్వాములకు ప్రభుత్వం అప్పజెబుతుందని అన్నారు. ఐదెకరాల భూమి ఉన్న వారికే రైతు భరోసాను పరిమితం చేయాలన్నారు. మొత్తం 80 శాతం రైతులకు ఒక కోటి 6 లక్షల ఎకరాలకు రూ.6400 కోట్లను 63 లక్షల రైతులకు రైతు భరోసా నిధులు ఉపయోగ పడతాయన్నారు. ధనిక రైతులకు రైతు భరోసా ఇవ్వడం వల్ల రాష్ట్ర ఖజానాపై సంవత్సరానికి 5 వేల కోట్ల భారం అవుతుందని అన్నారు. ఈ 5 వేల కోట్లతో రాష్ట్రంలోని 100 నియోజకవర్గాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేసుకొని పేదలకు ఉచిత వైద్యం అందించవచ్చని పేర్కొన్నారు. రెండో సంవత్సరంలో రూ.5 వేల కోట్లు విద్య కోసం గురుకుల పాఠశాలలకు పర్మనెంట్ భవనాల ఏర్పాటుకు ఉపయోగ పడుతుందన్నారు. ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ ఆలోచన చేయాలని కోరారు.

# డాక్టర్ శరత్ చంద్రమౌళికి ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్

**లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ నుంచి గుర్తింపు**



**డాక్టర్ వీరవల్లి శరత్ చంద్రమౌళి ఫైల్ ఫోటో ..**

సికింద్రాబాద్/ కంటోన్మెంట్ , జూన్ 25 ( ప్రజా జ్యోతి) : డాక్టర్ వీరవల్లి శరత్ చంద్రమౌళికి లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ నుంచి ఫెలోషిప్ లభించింది. ఇది ప్రపంచంలోనే ప్రఖ్యాత సంస్థ నుంచి అందిన అతిపెద్ద గౌరవం. వైద్యరంగంలో సాధించిన విజయాలు, ఈ రంగానికి చేసిన అసాధారణ సేవలకు గాను డాక్టర శరత్ చంద్రమౌళికి ఈ ఫెలోషిప్ ప్రకటించారు. లండన్‌లోని రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ముంతాజ్ పటేల్ ఈ సర్టిఫికెట్‌పై సంతకం చేశారు.

సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో పేరొందిన రుమటాలజిస్టుగా సేవలందిస్తున్న డాక్టర్ వీరవల్లి శరత్ చంద్రమౌళి సుదీర్ఘకాలంగా ఈ రంగంలో అసమాన సేవలు అందిస్తున్నారు. వైద్య ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడం, రోగులకు అందే చికిత్సలను మరింత మెరుగుపరచడంలో ఆయన నిబద్ధత కారణంగా ఆయనకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.

ఈ సందర్భంగా డాక్టర్ శరత్ చంద్రమౌళి మాట్లాడుతూ, ఈ గౌరవం అనేది కేవలం నాకు వ్యక్తిగతంగా లభించిన గుర్తింపు మాత్రమే కాదు. నా ఈ ప్రయాణాన్ని రూపుదిద్దిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, అధ్యాపకులు, స్నేహితులు, పేషెంట్లు.. వీరందరి సమైక్య కృషి ఫలితమే. ఈ సమాజ సంక్షేమం, ఆరోగ్యం కోసం నేను మరింత అర్థవంతంగా కృషి చేయడాన్ని కొనసాగిస్తూనే ఉంటాను" అని తెలిపారు.

భారతీయ వైద్యుల్లో కొత్త తరానికి ఈ గుర్తింపు అనేది ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. అంతర్జాతీయ వైద్య రంగంలో భారతదేశ నాయకత్వం మరింత ఎదుగుతుందనడానికి ఇదొక నిదర్శనం. ఈ అసాధారణ విజయం సాధించినందుకు డాక్టర్ వీరవల్లి శరత్ చంద్రమౌళిని కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, యావత్ కిమ్స్ వైద్య బృందం, ఇండియన్ రుమటాలజీ అసోసియేషన్ నేషనల్ చాప్టర్, ఇండియన్ రుమటాలజీ అసోసియేషన్ హైదరాబాద్ చాప్టర్ సభ్యులు మనస్ఫూర్తిగా అభినందించారు.

# ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లను సద్వినియోగం చేసుకోవాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**

**పెండింగ్ మెస్ చార్జీలు, అద్దె భవనాల బిల్లులు రిలీజ్ చేయాలి**

**టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్**



హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టల్ లు ఏర్పాటు చేసి విద్యనందిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వి నియోగం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళలో ఉంటూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆకాంక్షించారు. బుధవారం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్ బిసి భవన్ లో టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులతో కూడిన పోస్టర్ ను ఆర్.కృష్ణయ్య ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 120 బీసీ కాలేజ్ హాస్టల్స్, 64 ఎస్సీ, 20 ఎస్టీ హాస్టల్స్ ఉన్నాయని తెలిపారు. చదువుకునే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్ సౌకర్యం ఉచితంగా ఏర్పాటు చేశారన్నారు. పోషక విలువలతో కూడిన సన్న బియ్యం రుచికరమైన ఆహారం అందిస్తుందని పేర్కొన్నారు. ప్రైవేట్ కాలేజీలు హాస్టల్స్ వైపు వెళ్లి డబ్బులు వృధా చేసుకుని ఆర్థిక ఇబ్బందులకు గురి కావద్దని, అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ హాస్టల్స్ ఉన్నప్పుడు సద్వినియోగం చేసుకో వాలని విజ్ఞప్తి చేశారు. హాస్టల్స్ కొరకు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం కూరెళ్ళ మహేష్ కుమార్ విద్యార్థులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా లగ్జరీగా చదువుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వ హాస్టల్ లలో ఉందన్నారు. కానీ పెరుగుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మరిన్ని హాస్టల్స్ పెంచాలని కోరారు. ఉన్న హాస్టల్స్ కు ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో యజమానులు ఎప్పుడు తాళం వేస్తారో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు అద్దె భవనాల బిల్లులను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఏ రాష్ట్ర కో-ఆర్డినేటర్ నక్క రమేష్, సతీష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మస్క పవన్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లాపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

# కూలీపనికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం



**అదృశ్యమైన చాకలి రవి ఫైల్ ఫోటో**

సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్ .25( ప్రజా జ్యోతి ): కూలి పనికి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంగతం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది ఎస్ ఐ శివ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం .. కర్నూల్ కు చెందిన చాకలి రవి (40)ఓల్డ్ బోయినపల్లి బడే మసీద్ వద్ద కుటుంబ సభ్యుల తో కలిసి నివాసం వుంటూ రోజువారీ కులు పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు . ఈ క్రమంలో రెండు రోజుల క్రితం కూలీపనికి వెళ్తానని చెప్పి వెళ్లిపోయాడు. రోజూ మాదిరిగా వస్తాడునుకున్నా తిరిగి ఇంటికి రాలేదు. ఆచూకీ కోసం తెలిసిన వారి దగ్గర, బంధువుల దగ్గర వెతికినా ఫలితం లేకుండా పోయింది. దీంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివ శంకర్ తెలిపారు. అచూకీ ఎవరికైనా తెలిస్తే 6300950723 / 8712660288 , ఫోన్ నంబర్ కు ఫోన్ కు చేయాలనీ పోలీసులు తెలిపారు

# చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

**సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ , కార్పొరేటర్ చీర సుచిత్ర ,**



సికింద్రాబాద్ / కంటోన్మెంట్.జూన్.24 (ప్రజా జ్యోతి ): సికింద్రాబాద్ లో ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూలై పదమూడు నుండి ఉజ్జయిని మహంకాళి బోనాల జరుగనున్నాయి ఈ నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలను నిర్వహించుకోవాలన్నారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ తో పాటు, కార్పొరేటర్ చీర సుచిత్ర , కాంగ్రెస్ నాయకురాలు కోట నీలిమ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



చేవెళ్ల జూన్ 25(ప్రజా జ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి అందుబాటులోకి తీసుకురావాలన్నారు.కళాశాల పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులకు ఏ ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు విక్రయించాలి

### వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మావతి

### జిల్లా విత్తన స్క్వాడ్ బృందం ఆకస్మిక తనిఖీలు



యాచారం, జూన్ 25 (ప్రజాజ్యోతి): రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలని వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మావతి అన్నారు. జిల్లా విత్తన స్క్వాడ్ బృందం బుధవారం మండల కేంద్రంలోని ఎరువుల విత్తనాల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు విక్రయిస్తున్న ఎరువులు విత్తనాలను పరిశీలించారు. వ్యవసాయమే ప్రధానంగా వ్యవసాయ ఉత్పత్తులకు దోహదపడుతున్న రైతులకు పంటలు పండించే క్రమంలో వారికి కాలం చెల్లిన ఎరువులు విత్తనాలను విక్రయించడం ద్వారా రైతులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని వ్యవసాయ శాఖ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. తనిఖీలో టాస్క్ ఫోర్స్ సీఐ ముద్రాస్ అలీ, విత్తన ధ్రువీకరణ అధికారి లావణ్య, మండల వ్యవసాయాధికారి రవినాథ్ పాల్గొన్నారు.

## తమ న్యాయమైన డిమాండ్ల కోసం

## వెలిజర్ల వెంకటేశ్వర హేచరీస్ (ఈపీపీ) పరిశ్రమ ఎదుట

# కార్మికులు ఆందోళన

### గత 9 రోజులుగా ధర్నా, పట్టించుకోని యాజమాన్యం.



నందిగామ, జూన్ 25(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం , వెలిజర్ల గ్రామంలో గల వెంకటేశ్వర హేచరీస్ (ఈపీపీ) పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు తమకు దక్కాల్సిన హక్కులను యాజమాన్యం కాల రాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 9 రోజులుగా పరిశ్రమ ఎదుట ధర్నా చేపట్టారు. శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని, న్యాయ పరమైన డిమాండ్లను నెరవేర్చాలని కార్మికులు కోరుతున్నారు. గత సంవత్సరం డిమాండ్లను నెరవేర్చాలని నిరసన చేపట్టగా. అప్పుడు నామమాత్రంగా హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చకపోవడంతో గత 9 రోజులుగా పరిశ్రమ ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని కార్మికులు పేర్కొన్నారు. డిమాండ్లు ఏవీ కొత్తవి కావని, ప్రతి సంవత్సరం కనీసం 300 సర్వీస్ బెనిఫిట్స్ పెంచాలి.అని, 25 శాతం ఇంక్రిమెంట్ అమలులోకి రావాలి.అని, అలాగే, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కోసారి గ్రేడ్ చేంజ్ కావాలి అని, ఇవన్నీ కార్మికుల మౌలిక హక్కులే అని పేర్కొన్నారు. సీనియార్టీ ఉన్నా,తమకు దక్కాల్సిన హక్కులు దక్కడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు ప్రతి కార్మికుడికి 15 నుండి 30 సంవత్సరాల పైగా సేవా అనుభవం ఉన్నప్పటికీ తమకు న్యాయం కలగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏటా శ్రమించి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములం అయ్యాం. కానీ ఇప్పుడు కంపెనీ యాజమాన్యం మా కష్టాన్ని పట్టించుకోవడం లేదని తెలిపారు. శాంతియుతంగా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నాం, కానీ సంస్థ యాజమాన్యం తమ పలుకుబడితో పోలీసులను ఉపయోగించి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తోందని కార్మికులు ఆరోపించారు. తాము చర్చలకు ఎల్లప్పుడూ సిద్ధమేనని,

కానీ సమస్యలపై స్పందించకుండా కాలయాపన చేయడం బాధాకరమని పేర్కొన్నారు. తమ డిమాండ్లపై యాజమాన్యం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, లేకపోతే నిరసనలు మరింత ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.

## తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం




మొయినాబాద్ :జూన్ 25( ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మాస్టర్ మైండ్ స్కూల్లో బుక్స్ అమ్ముతున్నారన్న సమాచారంతో పాఠశాలకు వెళ్లి బుక్స్, యూనిఫార్మ్స్ పరిశీలించి పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బ్యాగరీ అరుణ్ కుమార్, మాట్లాడుతూ...మొయినాబద్ మున్సిపల్ పరిధిలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలలో బుక్స్ యూనిఫార్మ్స్ , విద్య హక్కు చట్టంకి విరుద్ధంగా అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు, ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు ,విద్యాశాఖ అధికారుల ప్రోత్సాలంతోనే ప్రైవేట్ పాఠశాలలు రెచ్చిపోయి, విచ్చలవిడిగా బుక్స్ యూనిఫామ్స్ అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని పీడిస్తున్నారని అన్నారు ,చేవెళ్ల డివిజన్లో ప్రైవేట్ విద్యాసంస్థలలో బుక్స్ యూనిఫార్మ్స్ అమ్మితే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకోదని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు, వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అనేక పాఠశాలలు కమర్షియల్ బిల్డింగ్లలో పాఠశాల నడుపుతూ కనీసం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూములు లేవు ఆడుకోవడానికి ఆట స్థలాలు కూడా లేవని అయినా విద్యాశాఖ అధికారులు చూస్తూ చూడనట్టు వ్యవహరించడం వెనుక ఏముందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షులు కార్యదర్శులు రేశ్వంత్, చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రదీప్, ప్రశాంత్, యశ్వంత్, సాయి, తేజ, తదితరులు పాల్గొన్నారు.




## మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యానికి చెందిన కార్ అతివేగంతో ఘోర ప్రమాదం

### ఇద్దరు మహిళలు చికిత్స పొందుతూ అశ్విని మరియు కుమ్మరి సుశీల మరణించారు



మొయినాబాద్: జూన్ 25 (ప్రజా జ్యోతి )మొయినాబాద్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఘోర రోడ్డు జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి చెందారు. అతివేగంగా వచ్చిన కారు స్కూటీ పైన వెళ్తున్న మహిళలను ఒక్కసారిగా ఢీ కొట్టడంతో వారు సినీ ఫక్కీ మాదిరిగా ఎగిరి చిందరావందరగా పడిపోయారు, ఈ ఘటనలో వాహనం పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యింది.ఈ ఘటనపై పిర్యాదిదారుడు బి నందకిశోర్ వయసు 40 సం, హిమాయత్ నగర్ నివాసి అతని భార్య అశ్విని, పిర్యాదుదారుని బావమరిది భార్య లక్ష్మి ఇద్దరు వారి స్కూటి పైన హిమాయత్ నగర్ నుండి రెడ్డి పల్లి గ్రామంలో ఉన్న మీసేవ కేంద్రానికి తేదీ 25.06.2025, 11:00 గంటలకు వెళుతున్నారు. మార్గ మధ్యలో చిల్కూర్ విలేజ్ యూకో బ్యాంక్ దగ్గర కుమ్మరి సుశీల వయసు 60 సం, మేడిపల్లి నివాసిని లిఫ్ట్ అడుగగా ఆమెను ఎక్కించుకొని ముగ్గురు రెడ్డి పల్లి వైపు వారి స్కూటి పైన వెళు తున్నారు రెడ్డిపల్లి సమీపంలో మల్లికార్జున హార్డ్వేర్ షాప్ ముందు ఎదురుగా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ యాజమాన్యానికి సంబంధించిన బ్రీజ కారు టీఎస్ 07 ఎఫ్ జెడ్ 2997 డ్రైవరు తన వాహనాన్ని అతి వేగంతో అజాగ్రత్తగా నడుపుకుంటు వచ్చి అశ్విని నడిపిస్తున్న స్కూటి కి బలంగా ఢీకొట్టడంతో వారికి బలమైన రక్త గాయాలు అయ్యాయి వెంటనే వారిని చికిత్స నిమిత్తం నగరంలోని ఆలివ్ హాస్పిటల్ కు అంబులెన్స్ ద్వారా తీసుకొని వెళ్లగా, చికిత్స పొందుతూ అశ్విని మరియు కుమ్మరి సుశీల మరణించారు. లక్ష్మి ప్రస్తుతం ఆలివ్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. వెంటనే పోలీసులు నిందుతుడికి కఠినంగా శిక్షించాలని స్థానికులు తెలిపారు,

# అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**1.5కిలోల గంజాయి స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం.డి. అన్వర్ పాషా**

**పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్**



తాండూర్ జూన్ 25 ప్రజా జ్యోతి :- తాండూర్ పట్టణంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని జిల్లా టాస్క్ ఫోర్స్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం.డి. అన్వర్ పాషా, తాండూరు ఎస్హెచ్ఓ సంతోష్ కుమార్ నేతృత్వం లోని పోలీస్ ల బృందం సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. అట్టి వ్యక్తి నుంచి 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు తాండూరు పట్టణంలో ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చి తాండూర్ పట్టణంలో గంజాయిని విక్రయిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమా చారం మేరకు తాండూర్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా సిబ్బందితో పాటు ఇద్దరు పంచులు (సాక్షులు)ను వెంటబెట్టుకుని తాండూరు పట్టణంలోని విలియమూన్ చౌరస్తాలో తనిఖీలు చేపట్టారు.

తనిఖీలలో భాగంగా, ఒక వ్యక్తి గోనె సంచి వేసుకొని నడుచు కుంటూ అనుమా నాస్పదంగా కనిపించాడు. పోలీసులు అప్రమత్తమై వెంటనే ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించడంతో అట్టి వ్యక్తి వద్ద గంజాయి లభించినట్లు చెప్పారు. తాండూర్ పట్టణం సీతారాం పేట్ కు చెందిన మొహమ్మద్ రఫీక్ వయస్సు 43 సంవత్సరాలు తండ్రి మొహమ్మద్ షబ్బీర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం వెలుగులతో చెప్పారు. ఈ ఘటనపై తాండూరు పోలీస్ స్టేషన్ లో ఎన్ డిపిఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, నిందితుడి నుండి సుమారు రూ 30 రూపాయల

విలువైన, 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన తాండూర్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ నారా యణ రెడ్డి అభినందించారు.

# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడమే కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్

**చెక్కులు పంపిణీ చేసిన**

**చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య**



శంకర్ పల్లి జూన్ 25( ప్రజా జ్యోతి)పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శంకర్ పల్లి పట్టణం మరియు మండలానికి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడమే లబ్ధిదారులకు మంజూరైన ఇరవైరెండులక్షల రెండువేల ఐదువందల యాభైరెండు రూపాయల కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం శంకర్ పల్లి మున్సిపాలిటీ మరియు మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన తొమ్మిదిలక్షల అరవైవేల రూపాయల 23చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా సిల్వర్ డెల్ స్కూల్ పుస్తకాల దందా

**షాప్ ను ముయించిన మున్సిపల్ అధికారులు**

**పుస్తకాలు విక్రయిస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి**

**పిడిఎస్ యు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్**

చేవెళ్ల జూన్ 25(ప్రజా జ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా షాపు లో ట్రేడ్ లైసెన్స్ లేకుండా పుస్తకాలు, యూనిఫాం లు అమ్ముతున్న సిల్వర్ డెల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్ అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా మున్సిపాలిటీ నుండి అనుమతులు లేకుండా షాపును ఓపెన్ చేసి సిల్వర్ డెల్ స్కూల్ యొక్క స్కూల్ డ్రెస్సెస్ అత్యధిక రేట్లకు అమ్ముతూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్న విషయం తెలుసుకున్న పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్ లు షాపును సందర్శించి. ఇట్టి విషయాన్ని స్థానిక మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వగా అధికారులు వెంటనే స్పందించి షాపును మూసి వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా షాపును నడుపుతూ తమ ఇష్టానుసారంగా అత్యధిక రేట్లకు స్కూల్ పుస్తకాలను డ్రెస్సులను అమ్ముతూ ఇంటర్ ఇంటర్నేషనల్ స్కూల్ అని పెట్టి విద్యార్థులను,విద్యార్థి తల్లిదండ్రులను మోసం



చేస్తున్నారని అన్నారు. దానితోపాటు మున్సిపాలిటీ చట్టం 2019 ప్రకారం ట్రేడింగ్ లైసెన్స్ తీసుకోకుండా, నిబంధనలకు వ్యతిరేకంగా స్కూల్ డ్రెస్సులు అత్యధిక రేట్లకు అమ్ముతూ మోసం చేస్తున్న షాపు యజమాన్యంపై దానితోపాటు స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మాస్టర్ మైండ్ స్కూల్ యాజమాన్యం



మొయినాబాద్ :జూన్ 25( ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మాస్టర్ మైండ్ స్కూల్లో బుక్స్ అమ్ముతున్నారన్న సమాచారంతో పాఠశాలకు వెళ్లి బుక్కు, యూనిఫార్మ్ పరిశీలించి పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బ్యాగరీ అరుణ్ కుమార్, మాట్లాడుతూ...మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలలో బుక్స్ యూనిఫార్మ్ , విద్య హక్కు చట్టంకి విరుద్ధంగా అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు, ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు ,విద్యాశాఖ అధికారుల ప్రోత్సాహంతోనే ప్రైవేట్ పాఠశాలలు రెచ్చిపోయి, విచ్చలవిడిగా బుక్స్ యూనిఫామ్స్ అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని పీడిస్తున్నారని అన్నారు ,చేవెళ్ల డివిజన్లో ప్రైవేట్ విద్యాసంస్థలలో బుక్స్ యూనిఫార్మ్ అమ్మితే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకోదని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు, వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అనేక పాఠశాలలు కమర్షియల్ బిల్డింగ్లలో పాఠశాల నడుపుతూ కనీసం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్రూములు లేవు ఆడుకోవడానికి ఆట స్థలాలు కూడా లేవని అయినా విద్యాశాఖ అధికారులు చూస్తూ చూడనట్టు వ్యవహరించడం వెనుక ఏముందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్షులు కార్యదర్శులు రేశ్వంత్, చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రదీప్, ప్రశాంత్, యశ్వంత్, సాయి, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# యాలాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్ సస్పెండ్

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి రేణుకాదేవి**

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 25(ప్రజా జ్యోతి): ఆవు మెదడు చూయిస్తూ విద్యార్థులకు విద్యా బోధన చేసిన సైన్స్ టీచర్ ను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వికారాబాద్ జిల్లాలోని యాలాల మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బయాలజీ బోధించే ఉపాధ్యాయురాలు ఆవు మెదడును చూయిస్తూ పాఠ్యాంశాన్ని బోధించారు. ఈ విషయంపై హిందూ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఇట్టి సంఘటనపై అందిన ఫిర్యాదును స్థానిక మండల విద్యాధికారి రమేష్ పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులను విచారణ చేసి, ప్రాథమిక విచారణ నివేదికను జిల్లా కార్యాలయానికి అందించడం జరిగింది. ఈ నివేదిక ఆధారంగా చేసుకొని బయోలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యాలాలలో పనిచేస్తున్న కాసింబిని జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం సస్పెండ్ చేయడం జరిగినదని. జిల్లా విద్యాధికారి రేణుకా దేవి ఒక ప్రకటనలో తెలిపారు.

# వారాంతపు సమావేశం నిర్వహించిన ఎంపీడీవో వెంకయ్య గౌడ్



శంకర్ పల్లి జూన్ 25( ప్రజా జ్యోతి ) శంకర్పల్లి మండల కార్యాలయం నందు ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ఆధ్వర్యంలో వారాంతపు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి బేస్మెంట్ లెవెల్ త్వరగా పూర్తిచేసి మిగిలిన అర్హులందరికీ ముగ్గు వేయించి బేస్మెంట్ లెవెల్ వర్క్ పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా శానిటేషన్, త్రాగునీరు, వనమహోత్సవం, నర్సరీ మొదలగు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఏపీవో, ఎంపీవో, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొనడం జరిగింది.